జిల్లాలో 87 కొత్త పోలింగ్ కేంద్రాలు

- జనవరి 6వ తేదీన తుది ఓటరు జాబితా
- కలెక్టర్ సంతోష్

రాజకీయ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్

నాగర్కర్నూల్, అక్టోబర్ 17 : స్పెషల్ సమ్మరీ రివిజన్-2025లో భాగంగా కొత్తగా పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన, నవంబర్‌లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం, డ్రాఫ్ట్ రోల్ ప్రచురణ, బూత్‌స్థాయి ఏజెంట్ల నియామకంపై గురువారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సీతారామరావుతో కలిసి కలెక్టర్ బదావత్ సంతోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 29న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరిగిందని, అందుకు సంబంధించి మార్పులు, తొలగింపులకోసం ఈనెల 29 నుంచి నవంబర్ 28వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 24న మార్పులు, తొలగింపులు దరఖాస్తులను పరిష్కరిస్తామని, జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. నాగర్కర్నూల్ నియోజకవర్గంలో 11, అచ్చంపేటలో 61, కొల్లాపూర్‌లో 15 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు పరిపాదనలను రూపొందించినట్లు పేర్కొన్నారు. అచ్చంపేట, నాగర్కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం 793 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా ప్రతిపాదించిన 87 పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం మూడు నియోజకవర్గాల పరిధిలో 880 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, తొలగింపుల కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాసీల్దార్లు, ఆర్డీవో కార్యాలయాల్లో ఓటరు నమోదు అధికారి కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎన్నికల సెక్షన్ విభాగం సూపరింటెండెంట్ రవికుమార్ ఎలక్షన్ డీటీ రఘు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నెలాఖరులోగా అందించాలి..

కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను ఈ నెలాఖరులోగా అందించాలని, నిర్లక్ష్యం వహించే యజమానులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ సంతోష్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సీతారామరావుతో కలిసి సివిల్ సప్లయ్ అధికారులు, రైస్‌మిల్లర్లతో మిల్లింగ్ రైస్ బకాయిలపై సమీక్ష నిర్వహించారు. తాసీల్దార్లతో మిల్లులను తనిఖీ చేయించి బ్లాక్ లిస్టులో ఉంచుతామని హెచ్చరించారు. 2023 వానాకాలానికి సంబంధించిన 73,136.680 మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాలోని 84 రైస్ మిల్లులు అందించగా, మిల్లులకు పంపిణీ చేసిన వడ్లను 49246.930 మెట్రిక్ టన్నుల బియ్యంగా మార్చి ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 28886.094 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందించడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న 20360.835 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఈనెల 31వ తేదీలోగా ఎఫ్‌సీఐకి సీఎంఆర్ అందించాలని కలెక్టర్ మిల్లర్లను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లయ్ డీఎం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేయాలి

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని విద్య, వైద్య, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు మౌలిక సదుపాయాల కల్పనకు వివరాలను అందజేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో మౌలిక వసతులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల్లో ప్రాథమిక స్థాయిలో కావాల్సిన మౌలిక వసతులను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు..

జిల్లాలోని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లతో లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వైద్యాధికారులు డయాగ్నోస్టిక్ సెంటర్లను సందర్శించి వివరాలు తెలుసుకోవాలన్నారు.

పత్తి కొనుగోలుకు చర్యలు చేపట్టాలి

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పత్తి కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు సూచించారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో పత్తి కొనుగోలుపై అదనపు కలెక్టర్ సీతారామరావు, సంబంధిత అధికారులు, ట్రేడర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని రకాల ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో 18 జిన్నింగ్ మిల్లులు ఉండగా, 15 నోటిఫై చేశామని, తేమశాతం 8 నుంచి 12 శాతం వరకు ఉండాలని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

వంగూరు, అక్టోబర్ 17 : కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరారు. మండలంలోని రంగాపూర్‌లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని ఉల్లంపల్లిలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలు బోయలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే సంవత్సరం వాల్మీకి జయంతిలోగా ఉల్లంపల్లిలో వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాలస్వామి, సీఈవో విష్ణుమూర్తి, నాయకులు పాండురంగా డ్డి, రమేశ్‌గౌడ్, షరీఫ్‌ఖాన్, ఆనంద్‌రెడ్డి, వాల్మీకి సంఘం రాష్ట్ర కార్యదర్శి శేఖర్, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, కృష్ణారెడ్డి, లాలూ యాదవ్, రమేశ్‌గౌడ్, సలేశ్వరం, బక్కయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కశిరెడ్డికి సన్మానం

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

చారకొండ, అక్టోబర్ 17 : మండలంలోని జూపల్లి నుంచి వంగూరు గేటు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.9కోట్లు నిధులు మంజూరు చేసిన సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్‌ను గురువారం కల్వకుర్తి క్యాంప్ కార్యాలయంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా చారకొండ నుంచి రాంపూరం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో రూ.3.50కోట్లు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాల్ రాంగౌడ్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్ తెలిపారు. బీటీ రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు ముస్త ఫాముజ్జు, తాజు, రియాజ్, షబ్బీర్,అజ్జు, రాజుయాదవ్, తిరుపతి ఉన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలు అదుపు

- ఎస్పీ వైభవ్ గైక్వాడ్

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ వైభవ్‌గైక్వాడ్

తిమ్మాజిపేట, అక్టోబర్ 17 : నేరాల అదుపునకు సీసీ కెమెరాలు ఎంతో అవసరమని ఎస్పీ వైభవ్ గైక్వాడ్ అన్నారు. గురువారం మండలంలోని అప్పాజిపల్లిలో గ్రామస్థులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక సీసీ కెమెరా 100మందితో సమానమన్నారు. చిన్న గ్రామమైనా అప్పాజిపల్లిలో గ్రామస్తులంతా ఐక్యంగా రూ.లక్షా 5వేలతో 14 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అంతకుముందు గ్రామంలో నర్సన్నగుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీనర్సింహ్మ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన తిమ్మాజిపేట పోలీస్‌స్టేషన్ సందర్శించారు. రికార్డులు, పోలీస్‌స్టేషన్ ఆవరణను పరిశీలించారు. ఆయన వెంట డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కనకయ్యగౌడ్, ఎస్సై నరేందర్ రెడ్డి, పీఏసీఎల్ ఇన్‌చార్జి రాందేవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతమ్మ, ఆలయ కమిటీ కార్యదర్శి రాంచంద్రా డ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి రమేశ్, శేఖర్‌రెడ్డి, సురేందర్ డ్డి, ఎల్లా రెడ్డి మహిపాల్, రాంరెడ్డి, సుందరయ్య, నారాయణ, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా పనులు పూర్తి చేయాలి

- కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, అక్టోబర్ 17 : కల్వకుర్తి మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కాంట్రాక్టర్లకు సూచించారు. కల్వకుర్తి పట్టణంలో 1, 21వ వార్డుల్లో టీయూఎఫ్ ఐడీసీ నిధుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. పట్టణాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, వార్డు సభ్యులు బాలు, సైదులు గౌడ్ ఏఈ షబ్బీర్ అహ్మద్, శివ, క్రాంతి, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రానీయొద్దు

- మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ శివశంకర్

మాట్లాడుతున్న మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ శివశంకర్

తాడూరు, అక్టోబర్ 17 : తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రానీయొద్దని మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ శివశంకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై సహాయకులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకర్లను శుభ్రపరిచే విధానం, నీటి క్లోరినేషన్‌ను గురించి వివరించారు. చేతిపంపులు పాడైనప్పుడు వాటిని రిపేర్ చేసే విధానాన్ని తెలిపారు. కలుషిత నీటి వల్ల రోగాలు ప్రభలే అవకాశముందని, అప్రమత్తంగా ఉండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించాలని సూచించారు. విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ జిల్లా ట్రైనర్ శంకర్, సిర్సవాడ, పాల్మూరు పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, శ్రీశైలం తోపాటు వివిధ గ్రామాల వాటర్ మెన్లు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : కొండూరులో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

ఘనంగా వాల్మీకి జయంతి

- కొండూరులో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపన
- హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే బీరం

తిమ్మాజిపేట : అప్పాజిపల్లిలో చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న నాయకులు

పెంట్లవెల్లి, అక్టోబర్ 17 : మండలంలోని కొండూరు గ్రామంలో వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం వాల్మీ మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, కొల్లాపుర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి వేర్వేరుగా హాజరై వాల్మీకి విగ్రహానికి పూజలు చేసి గ్రామస్తులకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణ కావ్యం రాసి నీతి, నియమాలతో ప్రతిఒక్కరికీ ఆదర్శంగా నిలిచాడన్నారు. వాల్మీకి రామతత్వంతో చూపిన సన్మార్గంలో నడుచుకుందామన్నారు. అంతకుముందు నిర్వాహకులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు, వాల్మీకి సంఘం నాయకులు గట్టు తిమ్మప్ప, రాములు, శ్రీనివాసులు, శివలింగం, ప్రసాద్ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపుర్, అక్టోబర్ 17 : కొల్లాపుర్ మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం వాల్మీకి మహర్షి జయంతిని జరుపుకొన్నారు. కొల్లాపుర్ పట్టణంలోని వాల్మీకి మహర్షి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. నియోజకవర్గంలోని వాల్మీకి నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడంతోపాటు వాల్మీకుల న్యాయమైన డిమాండ్ సాధన కోసం పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో వాల్మీకి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణమనాయుడు, రాము, నాయకులు రమేశ్, రెడ్డి సత్యం, కురుమయ్య, అంబన్న, పెద్ద వెంకట్, మధు, ఉశన్న పాల్గొన్నారు.

నాగర్కర్నూల్‌లో..

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 17: మండల కేంద్రంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. ఆ సంఘం నాయకుడు వెంకటయ్య మాట్లాడుతూ రామాయణాన్ని రచించిన మహాను భావుడు వాల్మీకి అని గుర్తు చేశారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, అక్టోబర్ 17 : మండలంలో వాల్మీకి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. అప్పాజిపల్లిలో స్థానిక ఆలయం వద్ద వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతమ్మ, నాయకులు యశ్వంత్, రమేశ్, వెంకటయ్య, సుందరయ్య, స్వామి, మహేశ్, ఎల్లయ్య, ఉసేన య్య, రాజు, జంగయ్య, నరసింహ, శ్రీను పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, అక్టోబర్ 17 : వాల్మీకి బోయల ఆరాధ్య దైవమైన వాల్మీకి జయంతిని గురువారం మండలంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వాల్మీకి బోయలు ఏకతాటిపై నిలబడి తమ హక్కులను సాధించుకున్నప్పుడే ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. కార్యక్రమంలో వాల్మీకి బోయ నాయకులు కృష్ణ, శ్రీశైలం, కాశీం, మల్లేశ్, రాములు, శేషయ్య, గణపతి, స్వామి, రవీందర్, లక్ష్మణ్, శేఖర్, రాజు, నరేశ్, శ్రీను, వెంకట్ స్వామి, ఉపేందర్, బక్కన్న పాల్గొన్నారు.

కొల్లాపూర్ : వాల్మీకి పూజలు చేస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

లింగాలలో వాల్మీకి చిత్రపటం పూజలు చేస్తున్న నాయకులు

హైదరాబాద్‌కు తరలిన బీఆర్ఎస్‌వీ నేతలు

సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్‌వీ విద్యార్థి నాయకులు

అచ్చంపేట, అక్టోబర్ 17 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం జరిగిన బీఆర్ఎస్‌వీ రాష్ట్రస్థాయి సమావేశానికి అచ్చంపేట నుంచి బీఆర్ఎస్‌వీ విద్యార్థి నాయకులు హాజరయ్యారు. సమావేశంలో బీఆర్ఎస్‌వీని బలోపేతం చేయడం, మండలాలు, నియోజకవర్గాల స్థాయి నేతల కమిటీల ఏర్పాటు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటాలు, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకులా సమస్యలపై విద్యార్థులు, ప్రజలతో కలిసి చర్చించినట్లు అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వంశీనాయక్, కిషన్, రాకేశ్, ఆంజనేయులు, పరమేశ్, రమేశ్, రాజు ఉన్నారు.

అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న విజయలక్ష్మి

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 17: మహిళలు, విద్యార్థినులు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని షీటీం జిల్లా ఇన్‌చార్జి విజయలక్ష్మి అన్నారు. గురువారం పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలు జెడ్పీహెచ్‌ఎస్‌లో షీటీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణంలో ఉన్న అమ్మాయిలు, మహిళలు షీటీం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఉపయోగించాలని వివరించారు. సమాజంలో మహిళలు, బాలికలు తెలిసిన వారి తోనేఎక్కువగా వేధింపులకు గురవుతున్నారని, జాగ్రత్తగా ఉండాలే తప్ప అధైర్యపడొద్దని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలను తప్పకుండా షీటీంని సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అలాగే భరోసా కోఆర్డినేటర్ శ్రీలత విద్యార్థులకు ఫోక్సో చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో షీటీం బృందం వెంకటయ్య, భరోసా టీం, ఎస్‌వీకే సభ్యులు, హెచ్ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

వంగూరు, అక్టోబర్ 17 : రాష్ట్రంలోని రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఎంతో మంది రైతులకు రుణమాఫీ కాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతుభరోసా విడుదల చేయాలని కోరారు. లేక పోతే రైతులతో కలిసి ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో బీజేపీ నాయకులు రామకృష్ణారెడ్డి, భీమయ్య, సైదులు, నవీన్‌రెడ్డి, యాదయ్య, మల్లేశ్, సైదులు, భాస్కర్‌రెడ్డి, కొండ లక్ష్మీడ్డి పాల్గొన్నారు.

కాల్వ కింది పంట పొలాల పరిశీలన

వెల్దండ, అక్టోబర్ 17 : మండలంలోని పోతెపల్లి గ్రామ రెవెన్యూ శివారులో కేఎల్ఐ కాల్వ కింది పొలాలను గురువారం కేఎల్ఐ డిప్యూటీ ఈఈ సమ్మయ్య పరిశీలించారు. కేఎల్ఐ కాల్వ ద్వారా ఎగువ నుంచి దిగువకు నీరు అధికంగా ప్రవహిస్తున్న సమయంలో కాల్వలు తెగి పంట పొలాలు నీట మునుగుతున్నాయని పోతెపల్లి గ్రామ రైతులు బుధవారం ఆయనకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన పోతెపల్లి, లింగారెడ్డిపల్లి శివారులోని కేఎల్ఐడీ 82, మేజర్ 19 కాల్వను, పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు కొండల్, బాలస్వామి, శ్రీశైలం పాల్గొన్నారు.

బాణాల క్షేత్ర సహాయకుడి సస్పెన్షన్

బల్మూరు, అక్టోబర్ 17 : మండలంలోని బాణాల గ్రామ ఈజీఎస్ క్షేత్రసహాయకుడు రాజేశ్‌ను కలెక్టర్, ఈజీఎస్ ఉన్నత జిల్లా అధికారులు సస్పెన్షన్ చేసినట్లు ఎంపీడీవో రాఘవులు గురువారం తెలిపారు. 14వ విడుత సామాజిక తనిఖీలో మొత్తం రూ.74,778లు అక్రమలు చేసినట్లు నివేదికలో ఉన్న తాధికారులు సూచించారు.

కుమ్రం భీంకు ఘన నివాళి

బల్మూరు, అక్టోబర్ 17 : మండలంలోని కొండనాగుల ప్రభుత్వ గిరిజన వసతి గృహంలో విద్యార్థులు కుమ్రం భీం వర్ధంతిని నిర్వహించారు. ఆయన నిజాంపై పోరాడిన గొప్ప నాయకుడని వార్డెన్ రాములు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

లింగాల, అక్టోబర్ 17 : పాముకాటుతో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి శివ శంకర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాముకాట్ల సంఖ్య పెరుగుతున్నాయన్నారు. గురువారం తెల్లవారు జామున పంట పొలాల్లో ఇద్దరు రైతులు పాము కాటుకు గురైనట్లు తెలిపారు. పొలాల్లోకి వెళ్లే సమయంలో వాటి బారిన పండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పాముకాటుకు గురైన వ్యక్తులకు వెంటనే ప్రభుత్వ దవాఖానకు తీసుకురావాలని సూచించారు.

కొల్లాపూర్‌లో భారీ వర్షం

కొల్లాపుర్, అక్టోబర్ 17 : కొల్లాపూర్ మండలంలో 47 మీ.మీ, పెంట్లవెల్లి మండలంలో 37 మీ.మీ, కోడేరు మండలంలో 19.6 మీ.మీ, పెద్దకొత్తపల్లి మండలంలో 16.2 మీ.మీ డివిజన్ వ్యాప్తంగా 119 మీ.మీ వర్షపాతం నమోదైనట్లు కొల్లాపూర్ డివిజన్ ఆర్డీవో యాదగిరి గురువారం ప్రకటనలో తెలిపారు. కొన్ని రోజులుగా నుంచి కురుస్తున్న వర్షాల ధాటికి మట్టి మిద్దెల్లో శిథిలావ్యవస్థ చేరిన ఇండ్లల్లో నివాసం ఉంటున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పేద విద్యార్థులకు చేయూత

అచ్చంపేట, అక్టోబర్ 17 : అచ్చంపేట నియోజకవర్గంలో పేద విద్యార్థులు ఉన్నత విద్య రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో కొన్ని సంవత్సరాలుగా అన్ని విధాలుగా చేయూత అందిస్తున్నామని జీవన్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ సుదర్శన్ అన్నారు. బల్మూర్ మండలం అంబగిరి గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన విద్యార్థిని మెడిసిన్ విద్యాభ్యాసానికి ప్రతి యేడాది రూ.25వేలు చొప్పున అందజేస్తామన్నారు. గత ఏడాది, ఈ సంవత్సరానికి సంబంధించి రూ.50వేలు కళాశాల ఫీజు అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని వలపట్ల కాలనీకి చెందిన వరమ్మ అనే విద్యార్థినికి తమ కళాశాలలో బీఈడీ చదవడం కోసం ఉచితంగా అడ్మిషన్ ఇచ్చామన్నారు.

అమ్రాబాద్ ఏవోగా మహేశ్

అమ్రాబాద్, అక్టోబర్ 17 : అమ్రాబాద్ ఏవోగా మహేశ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో వ్యవసాయాభివృద్ధికి, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కల్వకుర్తి, అక్టోబర్ 17 : కల్వకుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో 18 గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కల్వకుర్తి పీఏసీసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తి మండలంలో 13 గ్రామాల్లో, ఊర్కొండ మండలంలో ఐదు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు.

డీజీపీకి బొకే అందజేస్తున్న డాక్టర్ హరికాంత్‌రెడ్డి

డీజీపీ జితేందర్‌ను మండలకేంద్రానికి చెందిన ఎన్ఎమ్స్ దవాఖాన చైర్మన్ హరికాంత్‌రెడ్డి, ఎండీ మానస రెడ్డి హైదరాబాద్‌లో గురువారం కలిసి పూలబ